## అక్రమంగా మొరం తీస్తున్న జేసీబీ, టిప్పర్ సీజ్

వేలేరు, అక్టోబర్ 31 : అనుమతులు లేకుండా మొరం తీస్తున్న జేసీబీని, టిప్పర్‌ను పట్టుకుని సీజ్ చేసినట్లు వేలేరు ఎస్సై డీ హరిత తెలిపారు. మల్లికుదుర్ల శివారులో ప్రభుత్వ అనుమతులు లేకుండా మొరం తీస్తుండగా ఒక జేసీబీని, టిప్పర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఆమె తెలిపారు. టిప్పర్ డ్రైవర్ సుమన్, జేసీబీ డ్రైవర్ శేఖర్, వాహనాల యాజమాని యాకయ్యపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## రూ.5 లక్షలు స్వాధీనం

సుబేదారి, అక్టోబర్ 31 : సుబేదారి పోలీసు స్టేషన్ పరిధిలోని బాలసముద్రంలో మంగళవారం చేపట్టిన వాహన తనిఖీలో రూ.5లక్షలు పట్టుబడినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏ మధుసూదన్ తెలిపారు. హనుమకొండ జిల్లా దామెర మండలం ల్యాదెళ్ల గ్రామానికి చెందిన సుధమల్ల సురేందర్ కారులో రూ.5లక్షలు తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఆధారాలు చూపకపోవడంతో స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ తెలిపారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఎన్నికల అధికారులు

చెన్నారావుపేట, అక్టోబర్ 31 : మండల పరిధిలో ఎన్నికల అధికారులు, పోలీసులు పలువురి వాహనాలను తనిఖీ చేశారు. మండల పరిధిలో పాత ముగ్దుంపురం గ్రామ శివారులో వాహనాలను తనిఖీ చేశారు. ఆ సమయంలో నెక్కొండలో కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు వెళ్తున్న జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న వాహనాన్ని కూడా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల అధికారుల విధి నిర్వహణకు సహకరిస్తామని స్వప్న తెలిపారు.



పెద్ది స్వప్న వాహనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

# కొలువుల సంబురం

**రాష్ట్రంలో తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వివిధ శాఖల్లో అనేక ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ కొలువుల కోసం ఎదురు చూసిన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది. దీంతో ఎన్నో నిరుపేద కుటుంబాలు ప్రభుత్వ కొలువుల్లో చేరి సంబురపడుతున్నారు. మంగళ వారం పలువురు 'నమస్తే తెలంగాణ'త్రో తమ అభిప్రాయాలను పంచుకున్నారు.**



తల్లిదండ్రులు తరాల రాములు,కేతమ్మతో సందీప్

### సీఎం కేసీఆర్ పుణ్యమే..

**తరాల రాములు-కేతమ్మ, అలంకానిపేట, నెక్కొండ మండలం**

నాడు కొట్లాడి తెలంగాణ తెచ్చిన సీఎం కేసీఆర్ నేడు తమలాంటి నిరుపేద కుటుంబాల పిల్లలకు కొలువు దక్కేందుకు కారణమయ్యాడు. తెలంగాణ రావడంతోనే ఉద్యోగాలొస్తున్నాయి. డబ్బులు లేకుండా, పైరవీలు లేకుండా కష్టపడితే ప్రభుత్వ ఉద్యోగం దక్కుతుందన్న గ్యారంటీ వచ్చింది. కొడుక్కు ఉద్యోగం రావడంతో మా బాధలు తీరుతాయి. కొలువు దక్కడంతో సంతోషంగా ఉంది.

### కష్టపడితే కొలువు ఖాయం..

**తరాల సందీప్, అలంకానిపేట,-నెక్కొండ మండలం**

కష్టపడి చదివితే కొలువులు రావడం ఖాయం. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే నిరుద్యోగులకు కొలువులు రావడంతోపాటు ప్రైవేట్ రంగంలోనూ ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయి. నిరుద్యోగ యువత ప్రణాళిక ప్రకారంగా చదివి ఉద్యోగాలను దక్కించుకోవాలి. కానిస్టేబుల్ కొలువు రావడంతో ఇంటిల్లిపాది ఆనందంగా ఉన్నాం.

### పారదర్శకంగా నియామకాలు..

**గూడ శారద, సంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, చిట్యాల**



స్వరాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు పారదర్శకంగా జరుగుతున్నాయి. ఏడేళ్లు కాంట్రాక్ట్ లెక్చరర్‌గా విధులు నిర్వహించిన అనంతరం రాష్ట్ర ప్రభుత్వం 2017లో గురుకుల ఉపాధ్యాయ భర్తీకి టీఎస్‌పీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ ఇచ్చింది. నోటిఫికేషన్‌లో కష్టపడి చదువుకుని ఉద్యోగాన్ని సాధించా. చిట్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పోస్టింగ్ వచ్చింది.

### మెరిట్‌తోనే ఉద్యోగం సాధించా..

**పంతంగి రమేశ్, కొంకపాక, పర్వతగిరి మండలం**



మెరిట్‌తోనే జూనియర్ లైన్‌మెన్‌గా ఉద్యోగం సాధించాను. సీ ఎం కేసీఆర్ దయతో ఉద్యోగాల ను భర్తీ చేసిన క్రమంలో లైన్‌మెన్ కొలువును పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను. రాత పరీక్ష ద్వారా లైన్‌మెన్ నౌకరి కోసం దరఖాస్తు చేసుకున్నా. అనంతరం పోల్ క్లైంబింగ్ టెస్టులో ప్రతిభను కనబరిచాను. సర్టిఫికేట్ వెరిఫికేషన్ జరిగింది. 2019లో మెరిట్ ప్రకారం జూనియర్ లైన్‌మెన్‌గా ఉద్యోగం పొందడం ఆనందంగా ఉంది. సీఎం కేసీఆర్ యువతకు కొలువులను భర్తీ చేయడానికి శాయశక్తులా కృషి చేశారు. అదే మా పాలిట వరంగా భావిస్తున్నాం.

### ప్రతిభకే పట్టం కట్టారు..

**వేమిరెడ్డి హిమబింధు-ఏఈవో, రాయపర్తి మండలం**



తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో ప్రతిభాపాటవాలకే పట్టం కట్టారు. ఉద్యోగాల నోటిఫికేషన్‌ల విడుదల, ఉద్యోగాల నియామకాల కోసం పరీక్షల నిర్వహణ, ఫలితాల వెల్లడి, ఉద్యోగాల భర్తీ వంటి అనేక అంశాల్లో అత్యంత కట్టుదిట్టమైన వ్యవస్థను అమలుపర్చారు. అవినీతి, అక్రమాలు, బంధుప్రీతి, పక్షపాతం వంటి వాటికి ఎక్కడా తావు లేకుండా చూ శారు. మాది ఏపీలోని ప్రకాశం జిల్లాలోని గిద్ధలూరు మండల కేంద్రం. నాన్ లోకల్ కింది నాకు ఇక్కడ ఉద్యోగ అవకాశం వచ్చింది. ప్రభుత్వం ఉద్యోగులపై అనుసరిస్తున్న విధానాలు సంతృప్తికరంగా ఉన్నాయి

## అదుపు తప్పి లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**ఐదుగురికి గాయాలు**



ప్రమాదంలో దెబ్బతిన్న ఆర్టీసీ బస్సు

రాయపర్తి, అక్టోబర్ 31 : ప్రమాదవశాత్తు ముందు వెళ్తున్న లారీని ఆర్టీసీ బస్సు వెనుకాల నుంచి ఢీకొన్న ఘటన మంగళవారం మండల కేంద్రంలోని వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన ప్రకారం. వరంగల్ వైపు నుంచి ఖమ్మం వైపునకు వెళ్తున్న లారీకి అకస్మాత్తుగా గొర్రెల మంద అడ్డం రావడంతో లారీ డ్రైవర్ సడెన్ బ్రేక్ వేసినట్లు చెప్పారు. ఈ ఘటనలో ఒక గొర్రె మృతి చెందగా మరో నాలుగు గొర్రెలు తీవ్రంగా గాయపడినట్లు చెప్పారు. సడెన్ బ్రేక్‌తో ఆగిపోవడంతో లారీ వెనుకాలే వస్తున్న తొర్రూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు అదుపు తప్పి ముందు ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో బస్సు పాక్షికంగా ధ్వంసమైంది. బస్సులో ప్రయాణిస్తున్న ఐదుగురు ప్రయాణికులకు స్వల్పగాయాలయ్యాయి. దీంతో బీఆర్ఎస్ మండల నాయకుడు గుడిపూడి గోపాల్‌రావు తన వాహనంలో క్షతగాత్రులను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరం

న్యూశాయంపేట, అక్టోబర్ 31 : న్యూశాయంపేటలో రెడ్‌క్రాస్ మొబైల్ మెడికేర్ యూనిట్ హనుమకొండ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షతన మంగళవారం వృద్ధులకు ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ మదన్ మోహన్‌రావు వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సోసైటీ వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్ భారత ప్రభుత్వ సహకారంతో వృద్ధులకు ఇంటి వద్దనే సేవలు అందించేందుకు రెడ్ క్రాస్ సంచార వైద్యశాలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి నెలా గ్రామాల్లో క్యాంపు నిర్వహించి వృద్ధులకు వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులను అందించనున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపల్లి శివకుమార్, అరువ గంగాధర్, పవన్, కేశోజు రమేశ్, లక్ష్మణ్ రావు, రాధ, మొగిలి పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏసీపీ



ఐనవోలు పోలింగ్ కేంద్రంను పరిశీలిస్తున్న ఏసీపీ సతీశ్‌బాబు

ఐనవోలు, అక్టోబర్ 31: సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మామునూర్ ఏసీపీ సతీశ్ బాబు పరిశీలించారు. పర్వతగిరి సీఐ శ్రీనివాస్‌తో కలిసి ఐనవోలు, కొండపర్తి, వనమాలకనపర్తి, కక్కిరాలపల్లి గ్రామాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ మేరకు పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలను అధికారులకు వివరించారు. ఆయన వెంట ఎస్సై వంగాల నవీన్‌కుమార్, ప్రొహిబిషన్ ఎస్సై శ్రీనివాస్ ఉన్నారు.

## ఆర్ఎంపీకి దేహశుద్ధి చేసిన గ్రామస్తులు

చెన్నారావుపేట, అక్టోబర్ 31 : మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన ఆర్ఎంపీకి గ్రామస్తులు దేహశుద్ధి చేసిన ఘటన చెన్నారావుపేట మండలం అమినాబాద్ గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం.. గ్రామానికి చెందిన ఓ మహిళ అనారోగ్యంతో వైద్యం చేయించుకోవడానికి స్థానిక ఆర్ఎంపీ వద్దకు వెళ్లింది. వైద్యం చేస్తున్నట్లు నమ్మించిన వైద్యుడు మహిళతో అసభ్యంగా ప్రవర్తించడంతో సదరు మహిళ భయంతో కేకలు వేసింది. విషయం తెలిసిన బంధువులు, గ్రామస్తులు ఆర్ఎంపీకి దేహ శుద్ధి చేశారు. మహిళ బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తోట మహేందర్ తెలిపారు.

## దాడి కేసులో ఐదేళ్ల జైలు శిక్ష

వరంగల్ లీగల్, అక్టోబర్ 31 : గట్టు తగాదా విషయంలో రక్త బంధువులను కొట్టి గాయపరిచిన కేసులో నిందితులకు ఐదు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ వరంగల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి మండ వెంకటేశ్వరరావు మంగళవారం తీర్పు వెలువరించారు. కేసు పూర్వపరాల ప్రకారం వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామానికి చెందిన నిందితులు కత్తి దేవేందర్ కుటుంబం, బాధితులైన కత్తి నరేందర్ కుటుంబీకులు రక్త బంధువులు. వీరికి చెన్నారం శివారులో వ్యవసాయ భూమి కలదు. వ్యవసాయ భూమికి వెళ్లే దారి విషయంలో ఇరు కుటుంబాల మధ్య విభేదాలు ఉన్నాయి. ఒకరిపై ఒకరు సివిల్ క్రిమినల్ కేసులు కూడా దాఖలు చేసుకున్నారు. ఈ సందర్భంలో 2020 ఫిబ్రవరి 5వ తేదీన వ్యవసాయ భూమి వద్ద ఉన్న నరేందర్ భార్య మంజులను నిందితురాలు శైలజ అసభ్య పదజాలంతో దూషించారు. విషయం తెలుసుకొని అక్కడికి వెళ్లిన నరేందర్‌ను అతని తండ్రి శంకరయ్యను నిందితులైన కత్తి దేవేందర్, కత్తి దినేష్, కత్తి యాదగిరి, కత్తి శైలజలు మూకుమ్మడిగా కర్రలు గొడ్డలితో దాడి చేసి గాయపరిచారు. పక్క చెనులో ఉన్న వ్యక్తి వీరిని కాపాడి ఆసుపత్రికి తరలించడంతో ప్రాణాపాయము నుంచి తప్పించుకున్నారు. బాధితుని కొడుకు చిరంజీవి ఫిర్యాదు పై మామునూరు పోలీస్ విభాగం నిందితులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. అప్పటి ఇన్‌స్పెక్టర్ సార్ల రాజు ఈ కేసులో సరైన సాక్షాధారాలతో చార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణ సందర్భంగా సాక్షాధారాలను పరిశీలించిన న్యాయమూర్తి ఎం వెంకటేశ్వరరావు నలుగురు నిందితుల్లో దేవేందర్, యాదగిరి, శైలజలకు ఐదు సంవత్సరాల జైలు శిక్ష కత్తిదినేష్‌కు మూడు సంవత్సరాల జైలు శిక్ష వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ప్రకటించారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్కే అబ్దుల్ నబి వాదించారు. కోర్టు డ్యూటీ హెడ్ కానిస్టేబుల్ అజ్మీర సాంబు నాయక్, బీ రమేశ్‌లు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు. లైజన్ ఆఫీసర్ వెంకట స్వామి కోర్టుకు సహకరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★శ్రీ విజయలక్ష్మి వెజ్ - నాన్ వెజ్ పచ్చళ్ళు గ్రామాలలో సేల్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 30 వేలు+ ఉంటుంది. బైక్ తప్పనిసరి మండలానికి ఒకరు మాత్రమే ఆసక్తి గలవారు సంప్ర : 9030585133
KMM-10471

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

HMDA అప్రూవ్డ్ ప్లాటు

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

CHANGE OF NAME

I, **LAKSHMI SUNITHA DEVI** (New Name), previously called **SUNITHADEVI G** (Old Name), and residing at H.No. 9-18, Kothapally, Regonda, Jayashankar Bhupalpally District, T.S, India and solemnly declare.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565